మంగళవారం 3 జూన్ 2025

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

తిరిగి చలామణిలోకి రూ. 2000 నోట్లు?

- ఇంకా ఆర్థిక వ్యవస్థలో రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు
- 2025 మే 31 నాటికి 98.26% నోట్లు మాత్రమే వెనక్కి
- ఆర్‌బీఐ ఇష్యూ ఆఫీసుల్లో మార్చుకునేందుకు అవకాశం
- పోస్టాఫీసుల ద్వారా కూడా ఖాతాల్లో జమ చేసుకునే సౌకర్యం
- 2023 మే 19న రూ.2000 నోట్ల ఉపసంహరణ ప్రకటన

భారత్, అమెరికాల మధ్య

వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

- వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయి
- ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయి
- జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

గత పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

- "తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది
- ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది.
- తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ మాది.
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

బీజేపీ నేతల ఒళ్ళంతా కుట్రలు.. కుతంత్రాలు

ప్రజల ఆకాంక్షలు తీర్చేపని చేపట్టాం

- ప్రజల ఆకాంక్షలే మా అజెండా..
- వ్యవస్థల ప్రక్షాళనే ధ్యేయం
- రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్
- పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్న ముఖ్యమంత్రి
- మహిళలకు క్యూఆర్ కోడ్‌తో ఉచిత వైద్య పరీక్షల పథకం ప్రకటన
- కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యమన్న రేవంత్

హైదరాబాద్

విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు నేడు, నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డిశుభాకాంక్షలు తెలియజేశారు. గత పదేళ్లలో గాడితప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజా ఆకాంక్షల్ని నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే చర్యలు చేపట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందని, ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను - మిగతా3లో

కమల్ హాసన్ వ్యాఖ్యలను

రాజకీయం చేయొద్దు

- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- కర్ణాటక, తమిళనాడు మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండాలి
- ఈ విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదు

ఆ విషయం కవిత స్వయంగా చెప్పారు

- బీఆర్ఎస్, బీజేపీ కలిసి నడుస్తున్నాయన్న కవిత వ్యాఖ్యల ప్రస్తావన
- గతంలో తాము చెబితే ఇరు పార్టీల నేతలు కొట్టిపారేశారన్న మంత్రి
- కవిత ప్రకటనపై బీఆర్ఎస్, బీజేపీ స్పందించాలని మంత్రి డిమాండ్
- కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులపై విమర్శలు తగవని వ్యాఖ్య
- 'జై తెలంగాణ' నినాదం ప్రజలందరి సొత్తు, ఏ పార్టీకి పేటెంట్ లేదన్న మంత్రి

హైదరాబాద్

బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందన్న తమ వాదన నిజమని కేసీఆర్ కుమార్తె కవిత వ్యాఖ్యలతో రుజువైందని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసి నడుస్తున్నాయని కవిత స్వయంగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో ఇదే అంశాన్ని తాము ప్రస్తావిస్తే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పెద్దఎత్తున హడావుడి చేశారని, ఇప్పుడు కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ రెండు పార్టీల నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక అంశాలపై స్పందించారు. "బీఆర్ఎస్, బీజేపీ కలిసి ముందుకు సాగుతున్నాయని కవిత స్పష్టంగా చెప్పారు. ఆ రెండు పార్టీల మధ్య ఉన్న బంధాన్ని కేసీఆర్ కుమార్తె స్వయంగా బయటపెట్టారు. దీనిపై ఆ రెండు పార్టీల నేతలు ఏం సమాధానం చెబుతారు?" - మిగతా3లో

టర్కీ ఆర్థికం.. అతలాకుతలం

- 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు
- ఈ చర్యలు భారత్–టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి.
- టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది
- భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం

రేవంత్ అంత డబ్బు ఎక్కడ?

- అప్పులు పుట్టడం లేదని, తమను ఎవరు నమ్మడం లేదని ప్రతీ వేదిక మీద తన చేతకాని తనాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్
- 6,200 కోట్ల రూపాయలతో హిమాచల్ ప్రదేశ్ లో తెల్ల ఏనుగు లాంటి హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి టీజీ జెన్ కో ను రంగం లోకి దింపడం ఇంకో తుగ్లక్ చర్య
- రెండు దశాబ్దాల కాలంలో ఒక్కరు కూడా కట్టేందుకు ముందు రాని ప్రాజెక్ట్ ను ఎందుకు నేడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టవలసి వస్తోంది

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడం చేతకాని అసమర్థ రేవంత్ సర్కారు హిమాచల్ ప్రదేశ్ లో హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధం కావడంపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు గుప్పించారు. అప్పులు పుట్టడం లేదని, తమను ఎవరు నమ్మడం లేదని ప్రతీ వేదిక మీద తన చేతకాని తనాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్ కు 6,200 కోట్ల రూపాయలతో హిమాచల్ ప్రదేశ్ లో తెల్ల ఏనుగు లాంటి హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి టీజీ జెన్ కో ను రంగం లోకి దింపడం ఇంకో తుగ్లక్ చర్య తప్ప మరొకటి కాదన్నారు. హిమాచల్ లో హైడల్ ప్రాజెక్టు నిర్మాణ పనుల నుంచి మోసర్ బేర్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీ పారిపోయినా, ఎన్టీపీసీ లాంటి కేంద్ర ప్రభుత్వరంగ కంపెనీ 3 ఏండ్ల తర్వాత సాధ్యం కాదని వదిలేసిన 510 మెగావాట్ల ప్లాంట్ ని కట్టేందుకు టీజీ జెన్ కో ఒప్పందం ఎందుకు - మిగతా3లో

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



(తెలంగాణ గీతం) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సంస్తాన్ నారాయణపురం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పాండురంగ నాయక్,సర్వేల్ సర్పంచ్ కట్టెల బిక్షపతి ,గుజ్జ సర్పంచ్ మైల యాదవ రెడ్డి,కొత్తగూడెం సర్పంచ్ శేఖర్ రెడ్డి,లింగ వారి గూడెం సర్పంచ్ సురేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విచ్చేసి సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

మునుగోడు నియోజకవర్గ రోడ్లకు మహర్దశ

పంచాయతీరాజ్,రోడ్లు, భవనాల అధికారుతో సమావేశం అయినా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

మునుగోడు 2జూన్ (తెలంగాణ గీతం) మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న రోడ్ల పనులపై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... ప్రస్తుతం జరుగుతున్న పనుల అభివృద్ధి, మంజూరైన పనులు ఏ దశలో ఉన్నాయి, రోడ్డు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయా లేదా.? పనులు చేపడుతున్న ఏజెన్సీలు సకాలంలో పూర్తి చేస్తున్నారా లేదా? పంచాయతీరాజ్ నుండి రోడ్లు మరియు భవనాల శాఖకు బదిలీ అయిన రోడ్ల వివరాలు... 3.75 మీటర్లు వెడల్పు ఉన్న 43 పంచాయతీరాజ్ రోడ్లను 5.5 మీటర్లుగా మార్చిన తరువాత వాటి స్టేటస్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాలు, రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న భవనాల స్టేటస్ లాంటి మరికొన్ని విషయాలు ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం మనుగడలో ఉన్న పనులను వీలైనంత తొందరగా పూర్తి చేసేలా ఏజెన్సీ లతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు... మంజూరై టెండర్ ప్రక్రియ లో ఉన్న పనులకు వెంటనే ఏజెన్సీలను సెలెక్ట్ చేసి పనులు మొదలు పెట్టాలన్నారు..తక్షణమే చేయాల్సిన పనులకు సంబంధించి రోడ్లపై ఏర్పడిన గుంతలు చాలా ప్రమాదకరంగా మారాయని వెంటనే వాటిని పూడ్చి ప్రతి రోడ్డు మోట్రబుల్ కండిషన్స్ లో ఉండేలా చూసుకోవాలన్నారు ... రోడ్డుకు ఇరువైపులా జంగల్ క్లియరెన్స్ కు సంబంధించి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి నిధులు మంజూరు చేయిస్తానని ఆ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు పనులకు సంబంధించి పనులవారీగా సమీక్ష చేసి వాటి స్టేటస్ ని తెలుసుకున్నారు... ఈ సమీక్ష సమావేశంలో రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలి

ఇబ్రహీంపట్నం మున్సిపాల్ కమిషనర్ రవీందర్ సాగర్

ఇబ్రహీంపట్నం,జూన్ 2 (తెలంగాణ గీతం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మున్సిపాలిటీల్లో చేపట్టనున్న వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ రవీందర్ సాగర్ పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల కార్యక్రమంపై మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల ప్రణాళికను నేటి నుంచి సెప్టెంబర్ 10వ తేది వరకు నిర్వహిస్తుందని, ఒక మార్పు–అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. పారిశుధ్యం, మౌళిక సదుపాయాల కల్పన, ఆర్థికవృద్ధి, తడి పొడి చెత్త వేరు చేయడం, వన మహోత్సవం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన, పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సదుపాయాల కల్పన, ఆర్థికవృద్ధి, తడి పొడి చెత్త వేరు చేయడం, వన మహోత్సవం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన, పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతకుముందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో క్యాండోర్ శ్రైన్ హై స్కూల్ విద్యార్ధుల విజయ కేతనం

ర్యాంకు లు సాధించిన విద్యార్ధులను ఘనంగా సన్మానించిన స్కూల్ చైర్మన్ మల్లారెడ్డి.

రంగారెడ్డి జిల్లా:హయత్ నగర్(తెలంగాణ గీతం)జూన్03: ఈరోజు విడుదలైన అడ్వాన్స్ ఫలితాల్లో పెద్ద అంబర్ పేట్ లక్ష్మారెడ్డి పాలెం లో ఉన్న క్యాండోర్ శ్రైన్ హై స్కూల్ టువెల్త్ గ్రేడ్ పూర్తిచేసుకున్న విద్యార్థులు విజయ ఢంకా మోగించారు, సాయి సిద్ధార్థ్ రెడ్డి అనే విద్యార్థి %జీజుజు% అడ్వాన్స్ ఆల్ ఇండియా లెవెల్ లో 397 వ ర్యాంక్ సాధించగా మరో విద్యార్ది వేదాంత 5000 ర్యాంక్ ను సాధించడం జరిగింది,ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లితండ్రులను క్యాండోర్ శ్రైన్ హై స్కూల్ చైర్మన్ మల్లారెడ్డి స్కూల్ ఆవరనలో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి ర్యాంకులు వచ్చేలా తీర్చిదిద్దటమే తమ స్కూల్ లక్ష్యం అని చైర్మన్ మల్లారెడ్డి తెలిపారు...

ఘనంగా ఆవిర్బవ దినోత్సవం పాల్గొన్నా బిఆర్ఏస్ రాష్ట్ర నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి

హయత్ నగర్, 2జూన్ (తెలంగాణ గీతం) తెలంగాణ ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా ఇబ్రహీంపట్నం బిఆర్ ఏస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా మరియు బిఆర్ఏస్ పార్టీ జెండాను రంగారెడ్డి జిల్లా బిఆర్ఏస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి బిఆర్ఏస్ రాష్ట్ర నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి ఎగరావేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలించడం చేతకాక అబద్దాలతో అసత్య ప్రచారాలు చేస్తుందని సోషల్ మీడియాకి పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమ పథకాలు అందించడంలో విఫలం అయ్యారని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని పేద కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్రంలోని బిఆర్ఏస్ పార్టీ నాయకులు సైనికుల పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం హయత్ నగర్ బిఆర్ఏస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షం

బిఆర్ఏస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.

ఇబ్రహీంపట్నం, జూన్ 02 (తెలంగాణ గీతం) చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని రంగారెడ్డి జిల్లా బిఆర్ఏస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఇబ్రహీంపట్నంలోని బిఆర్ఏస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఎగరావేశారు.ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ పోరాటం అగ్నికణంగా ఎగిసిపడిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసి భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిపారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు ముందుకు సాగి కేంద్రం మెడలు వంచి తెలంగాణ సాధించారన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు నిలిపితే, సీఎం రేవంత్ రెడ్డి విధ్వంసం చేస్తున్నాడని అన్నారు.మళ్లీ కేసీఆర్ సీఎంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ హయాంలో విధ్వంసం, విద్వేషాలు తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు.రాష్ట్రాన్ని అదోగతి పాలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కేసీఆర్ కు పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రాథలయ శాఖ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి,రంగారెడ్డి జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు బూడిద రామ్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్ కుమార్,వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఏస్ యువనాయకులు జెర్కొని రాజు, మండల అధ్యక్షులు బుగ్గరాములు, యాచారం మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్,నిట్టు జగదీష్,చీరాల రమేష్,దానంజయ్య ఇబ్రహీంపట్నం, మంచాల,యాచారం, హయత్ నగర్ మండల బిఆర్ఏస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలి

ఏఆదిబట్ల కమిషనర్ బాలకృష్ణ

ఇబ్రహీంపట్నం,జూన్ 2 (తెలంగాణ గీతం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మున్సిపాలిటీల్లో చేపట్టనున్న వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలని ఆదిబట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల కార్యక్రమంపై మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి అదిబట్లలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల ప్రణాళికను నేటి నుంచి సెప్టెంబర్ 10వ తేది వరకు నిర్వహిస్తుందని, ఒక మార్పు–అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. పారిశుధ్యం, మౌళిక సదుపాయాల కల్పన, ఆర్థికవృద్ధి, తడి పొడి చెత్త వేరు చేయడం, వన మహోత్సవం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన, పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సదుపాయాల కల్పన, ఆర్థికవృద్ధి, తడి పొడి చెత్త వేరు చేయడం, వన మహోత్సవం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన, పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతకుముందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

ఇంటర్నెట్ డెస్క్: ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై అగ్రరాజ్యానికి, భారత్‌కు మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చల్లో పాల్గొన్న సమయంలోనూ మాట్లాడుకున్నారన్నారు. వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయన్నారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయని వెల్లడించారు. ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని గోయల్ తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు. ఈవిషయంపై భారత వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో వాషింగ్టన్‌లో అధికారులతో ప్రతిపాదిత ఒప్పందంపై చర్చలు జరిపారని గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్–భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులు, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్నిరకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థ దృష్టికి తీసుకువెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా.. అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. ఈమేరకు ప్రపంచ వ్యాణిజ్యసంస్థ యూఎస్‌కు నోటీసులు పంపగా.. వాటిని అగ్రరాజ్యం తిరస్కరించింది.

కమల్ హాసన్ వ్యాఖ్యలను రాజకీయం చేయొద్దు

ఇంటర్నెట్ డెస్క్: కన్నడ భాషపై ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అయితే, ఈ విషయమై తాను మాట్లాడదలుచుకోలేదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ అంశానికి సంబంధించిన చరిత్ర తనకు తెలియదని అన్నారు. కర్ణాటక, తమిళనాడు మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండాలని, ఈ విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. 'దీన్ని మనం రాజకీయ అంశంగా మార్చొద్దు. మనం ఇరుగుపొరుగు వారము. శత్రువులం కాదు. అందరం కలిసిమెలిసి జీవించాలి. కర్ణాటక నీళ్లు తమిళనాడుకు వెళతాయి. అక్కడి వారు ఇక్కడకు వస్తుంటారు. నాకు ఈ అంశానికి సంబంధించి చరిత్ర గురించి తెలియదు. అందుకే, దీనిపై మాట్లాడదలుచుకోలేదు' అని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. అంతకు మునుపు సీఎం సిద్దరామయ్య కమల్ హాసన్‌ను విమర్శించారు. 'కన్నడ భాషకు సుదీర్ఘ చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్‌కు ఈ విషయం తెలియదు' అని ఇటీవల ఓ సమావేశంలో అన్నారు.

తన తాజా చిత్రం థగ్ లైఫ్ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బెంగళూరులో కమల్ హాసన్ మాట్లాడుతూ తమిళ భాష నుంచి కన్నడ వచ్చిందని అన్నారు. దీంతో, ఒక్కసారిగా వివాదం చెలరేగింది. వివిధ కన్నడ సంఘాలు నిరసనలకు తెరతీశాయి. కమల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. కన్నడ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ భగ్గుమన్నాయి. క్షమాపణలు చెప్పకపోతే సినిమాను బ్యాన్ చేస్తామని హెచ్చరించాయి. కమల్ హాసన్ మాత్రం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. తన తప్పు ఉంటే క్షమాపణలు చెప్పి ఉండే వాడినని అన్నారు. సినిమాపై నిషేధం హెచ్చరికల గురించి కూడా స్పందించారు. తనకు న్యాయం, చట్టంపై నమ్మకం ఉందని చెప్పారు. భారత్ ప్రజాస్వామిక దేశమని అన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కన్నడ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్.. థగ్ లైఫ్ సినిమా రాష్ట్రంలో విడుదల కాకుండా బ్యాన్ చేసింది.

ప్రజల ఆకాంక్షలు తీర్చేపని చేపట్టాం

-మొదటిపేజీ తరువాయి

ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎఉఖూఅ)ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఊఖీఅ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం' అన్నారు. 'కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పం తీసుకున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వారి ఉత్పత్తులను విక్రయించేందుకు హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సలు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని చూస్తున్నాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం.స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.

రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్ధతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500

బోనస్ ఇస్తున్నాం. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తాం.మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్ ను ఆదేశించాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకువస్తున్నాం. 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం.

రిజర్వేషన్లు, కుల గణన

బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించి బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతున్నాం. శాసనసభ శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించుకున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. ఎస్సీ ఉపకులాలవర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టన్నాం. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాంనిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. నియోజకవర్గానికి 3500 ఇండ్లు. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి తీరుతాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్దిదారులకు 53కోట్ల 64లక్షల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసాం. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్న బియ్యం పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటనల ద్వారా 3లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్ లో ఇదొక తొలి మెట్టు.

బీజేపీ నేతల ఒళ్ళంతా కుట్రలు.. కుతంత్రాలు

హైదరాబాద్: త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ పై లేనిపోనివి మాట్లాడుతున్న బిజెపి నేతలు ఆయనకు భెశరథితూగా క్షమాపన చెప్పాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జగ్గారెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం గాంధీ భవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పుల్వామా దాడి తర్వాత కేంద్ర లోని . బీజేపీ ప్రభుత్వం షాక్ లో ఉందన్నారు. పుల్వామా దాడి వివరాలు అడిగితే . రాహుల్ గాంధీ ని కిషన్ రెడ్డి...బండి సంజయ్ లు...రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు . పాకిస్తాన్ మిలిటెంట్లు దేశంలోకి చొరబడి..26 మంది నీ కాల్చి చంపారు . ప్రధాని మోదీ...రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా రాహుల్ గాంధీపై విమర్శలు కాశ్మీర్ లోకి ఉగ్రవాదులు వచ్చి పార్క్ లో 26 మందిని కాల్చేంత వరకు కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేసిందో జవాబు చెప్పాలని కిషన్ రెడ్డి...సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. మోడీ దేశానికి ఇప్పటి వరకు ఎందుకు సమాధానం చెప్పలేదు మీరు నిద్రావస్థలో ఉండి...రాహుల్ గాంధీ పై విమర్శలు చేస్తూ...డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు.దీనికి సమాధానం చెప్పకుండా మాట్లాడితే ప్రతిఘటిస్తాంతప్పులు మీరు చేసి..ప్రతిపక్ష నాయకుడి పై నిందలా..?జ్ఞానం ఉండి... అజ్ఞానులు గా మాట్లాడుతున్నారు.యుద్ధం జరుగుతుంటే... పాకిస్తాన్ ను ఓడిస్తారు మోదీ అనుకున్నారు ప్రజలు. సడన్ గా యుద్ధం ఆగిపోయింది అని బ్రేకింగ్ లు వచ్చాయి . మోడీ ప్రకటన చేస్తారు అనుకుంటే ట్రంప్ ప్రకటన వచ్చింది మోడీ యుద్ధం చేయండి మీ వెనక మేము ఉంటాం అని రాహుల్ గాంధీ చెప్పారు . ట్రంప్ ఇండియా..పాకిస్తాన్ యుద్ధం ఆపినట్టు ప్రకటించారు . రాహుల్ గాంధీపై పెద్ద పెద్ద

మాటలు మాట్లాడుతున్నారు దేశ ప్రజలకు యుద్ధం ఆగినట్టు మోడీ చెప్పాల్సింది ...ట్రంప్ చెప్పినందుకు మీకు సిగ్గు అనిపించడం లేదా..? అని ప్రశ్నించారు.కాంప్రమైజ్ మీరు అయ్యి...మా నాయకుడిని నిందిస్తారా..?ఎప్పుడైతే ట్రంప్ ప్రకటన చేశాడో... ఇందిరాగాంధీ సోషల్ మీడియా లో తెరపైకి వచ్చారు ట్రంప్ మాటలకు మోదీ తలొగ్గడం ఏంటని ప్రజలు వ్యతిరేకించారు ఇందిరా గాంధీ హయంలో అమెరికా జోక్యం చేసుకునే ప్రయత్నం చేసినా.. ఎవరి జోక్యం అవసరం లేదు అని చెప్పిందిప్రధాని మోడీ.. వాజ్ పాయ్ బర్త్ డే రోజు దేశంలో లేకుండా పాకిస్తాన్ వెళ్లలేదా..?అదే రోజు పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి వెళ్ళి..నవాజ్ షరీఫ్ తల్లి కాళు ళ్ళ మొక్కలేదా..?వీటికి సమాధానం చెప్పాలి..చెప్పా పెట్టకుండా వాజ్ పాయి బర్త్ డే రోజు పాకిస్థాన్ వెళ్ళడం సమంజసమేనా..?కిషన్ రెడ్డి..సంజయ్ లు దీనికి సమాధానం చెప్పాలని జగ్గ రెడ్డి డిమాండ్ చేసారు. అప్పుడు రాహుల్ గాంధీ గురించి మాట్లాడండి రాహుల్ గాంధీ నాయనమ్మ ఇందిరాగాంధీ సాహసం ముందు బీజేపీ నేతలు ఎంత..? మోడీ చేసిన తప్పులకు మొఖం ఎక్కడ పెట్టుకుంటారువాజ్ పాయ్ పార్లమెంట్ లోనే దుర్గా మాత గా పోల్చారు370 ఆర్టికల్ మోడీ తీసేశాడు.. మళ్ళీ ఎందుకు వచ్చింది ఉగ్రవాదంమూడు సార్లు పాకిస్థాన్ ను తిట్టే ప్రధాని అయ్యాడు..26 మందిని చంపినోడు ఎక్కడో తెలుసుకోలేదు.. సిగ్గు అనిపించడం లేదా కిషన్ రెడ్డిబీజేపీ వాళ్లు చేసే ర్యాలీ లు ఎందుకో ట్రంప్ కే తెలియాలితెలంగాణ లో ఉన్న బీజేపీ నేతలకు తలకాయ ఉంది కానీ బేజా లేదు బీజేపీ నేతల ఒళ్ళంతా కుట్రలు..కుతంత్రాలు ఉంటాయి

డ్రైవింగ్ స్కూల్స్ దందా

నల్గొండ : కారు అంటే ప్రతి ఒక్కరికి నడపాలని ఉంటుంది. అందుకే ఉద్యోగులు, యువత, గృహిణులు డ్రైవింగ్ నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. దీన్ని అదునుగా చూసుకొని నల్లగొండ జిల్లాలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు రెచ్చిపోతున్నాయి. ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారు. డ్రైవింగ్ నేర్పిస్తే రూ.4 వేలు నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. లైసెన్స్ ఇప్పిస్తామని చెప్పి అదనంగా మరో రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవంగా చెప్పాలంటే లైసెన్స్ ఇచ్చే అధికారం శిక్షణ కేంద్రాలకు లేదు. ఆర్టీఏ కార్యాలయంలో పెట్టే పరీక్షలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు తామే ఇప్పిస్తామంటూ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో ఉన్న అన్ని డ్రైవింగ్ స్కూళ్లలో ఇదే తంతు జరుగుతుంది.డ్రైవింగ్ స్కూళ్లలో చేరేవారికి 20 రోజు లు వివిధ రకాల అంశాల్లో శిక్షణ ఇవ్వాలి. మొదట సి మ్యులేటప్ప నేర్పించడంతో పాటు తరగతిలో పాఠాలు బోధించాలి. చివరి దశలో మాత్రమే వాహనంలో కూర్చోబెట్టి ప్రాక్టికల్ శిక్షణ ఇస్తారు. కానీ జిల్లాలో చాలా శిక్షణ కేంద్రాల్లో ఇవేమీ పాటించట్లేదు. వారం నుంచి 10 రోజుల పాటు రహదారులపై స్టీరింగ్ అప్పగించి తిప్పుతున్నారు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ మందికి నేర్పిస్తున్నారు.ఆర్టీఏ కార్యాలయంలో ఎలాంటి పరీక్ష పెట్టకుండా డబ్బులకు ఆశపడి లైసెన్సు ఇప్పిస్తున్నారు. శిక్షణ ఇచ్చే ముందు రవాణా శాఖ అనుమతి కలిగిన రిజిస్టర్డు నంబరు వాహనాన్ని వినియోగించాలి. కానీ చాలా చోట్ల ఫిట్నెస్ లేని వాటిని రోడ్డెక్కిస్తున్నారు. నంబరు ప్లేట్ లేనివి, కాలపరిమితి తీరిన వాటిపై శిక్షణ ఇస్తున్నారు. ఒకే వాహనానికి అనుమతి ఉంటే రెండు, మూడు కార్లకు బోర్డులు పెట్టి శిక్షణ ఇస్తున్నారు.కరోనా తర్వాత ప్రైవేట్ వాహనాల వినియోగం అధికమైంది. కార్ల అమ్మకాలు భారీగా పెరిగా యి. ఇటీవలె కాలంలో ఆడా, మగ తేడా లేకుండా డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని శిక్షణ కేంద్రాల నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.పూర్తి స్థాయిలో నడవడం నేర్పకుం డానే, భద్రతా సూచికలపై అవగాహన కల్పించకుండానే లైసెన్సు ఇప్పిస్తున్నారు. వాహనాన్ని ఎలా నడపాలని మాత్రమే చెబుతూ రహదారి నిబంధనలపై పూర్తి స్థాయిలో చెప్పట్లేదు. ఈ కారణంగా ఇటీవల కాలంలో రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయి.అనుమతి పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ ఎలా ఇస్తున్నారు. డ్రైవింగ్కు వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు నిఘా పెట్టాలి. జిల్లాలో ఎక్కడా ఇలాంటి తనిఖీలు జరగడం లేదు. దీంతో శిక్షణ ఇస్తున్నవారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. శిక్షణ కేంద్రాలను ఆన్లైన్ చేయకపోవడం నియంత్రనణ చేయడం లేదు.కొన్ని డ్రైవింగ్ స్కూళ్లలో అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ, వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టాలి.డ్రైవింగ్ నేర్పిస్తున్న వాహనం ఎన్ని కిలోమీటర్లు తిరిగిందో పరిశీలించడం లేదు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. కొన్ని స్కూళ్లకు అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరముంది.

గత పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

హైదరాబాద్: ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. "తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ మాది. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లింది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

రేవంత్ అంత డబ్బు ఎక్కడ?

-మొదటిపేజీ తరువాయి

చేసుకుందో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాల కాలంలో ఒక్కరు కూడా కట్టేందుకు ముందు రాని ప్రాజెక్ట్ ను ఎందుకు నేడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టవలసి వస్తోందని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండానే తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రభుత్వం తో ఎంవోయు చేసుకొని అప్ ఫ్రంట్ ప్రీమియం కింద 26 కోట్ల రూపాయలు చెల్లించి మరో 26 కోట్ల రూపాయలు చెల్లించేందుకు సిద్ధపడడాన్ని బట్టి తెలంగాణ ప్రభుత్వం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెపుతున్న మాటలు ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికేనని తేలిపోయాయన్నారు. 2009లోనే మోసర్ బేర్ కంపెనీ 64 కోట్ల అప్ ఫ్రంట్ ప్రీమియం చెల్లించి హిమాచల్ ప్రదేశ్ లోని ప్రతిపాదిత సేలి,మియార్ లో హైడ్రో పవర్ ప్రాజెక్టులు కట్టాలని భావించింది. కానీ సాంకేతికంగా, ఆర్థికంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అనంతరం తాము చెల్లించిన 64 కోట్ల ప్రీమియంని హిమాచల్ ప్రభుత్వం తిరిగి ఇవ్వనందుకు గాను ఆ రాష్ట్ర హై కోర్టును ఆశ్రయించింది. హిమాచల్ హైకోర్టు మోసర్ బేర్ కంపెనీకి వడ్డీతో సహా తీసుకున్న డబ్బును 2023 జనవరిలోనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఢిల్లీలోని హిమాచల్ భవన్ ను వేలం వేసి ఆ డబ్బుని కంపెనీకి చెల్లించాలని 2024 నవంబర్ లో హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 7 నెలలకు పైగా అత్యధికంగా మంచు కురిసే ప్రాంతంలో హైడ్రల్ పవర్ ప్రాజెక్ట్ సాధ్యం కాదని 2019లో ఒప్పందం చేసుకున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ కూడా చేతులు ఎత్తేసి ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అలాంటి అనువు కాని ప్రాంతం లో 6,200 కోట్ల రూపాయల ప్రాథమిక అంచనాతో 510 మెగా వాట్ల హైడ్రల్ ప్రవర్ ప్రాజెక్టులకు ఎందుకు రేవంత్ రెడ్డి సర్కారు ఉబలాటపడుతుందో శ్వేతా పత్రం విడుదల చేయాలని భట్టి విక్రమార్క ను హరీష్ రావు డిమాండ్ చేశారు. ఫీజిబిలిటీ రిపోర్టు, డీపీఆర్ లు లేకున్నా, జెన్ కో బోర్డు ఆమోదం లేకున్నా కూడా ఎంవోయూ చేసుకొని 26 కోట్ల రూపాయలు ఎందుకు చెల్లించారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని, అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. రెండు కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య జరుగుతున్న గూడు పుఠాణి ఏందో గల్లీ కాంగ్రెస్ చెప్తుందా? ఢిల్లీ కాంగ్రెస్ చెప్తుందా? హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ చెప్తుందా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని నిర్దిష్టమైన సమాచారం మా వద్ద ఉంది. త్వరలోనే కాంగ్రెస్ అవినీతి బండారాన్ని పూర్తి ఆధారాలతో బయటపెడతామని ప్రకటించారు.

ఆ విషయం కవిత స్వయంగా చెప్పారు

-మొదటిపేజీ తరువాయి

అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై ఏర్పాటు చేసిన దర్యాప్తు కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఇది ఒక స్వతంత్ర దర్యాప్తు కమిషన్ అని, అటువంటి కమిషన్‌ను రాజకీయ కోణంలో విమర్శించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కమిషన్ తన పని తాను చేసుకుపోతుందని, దానిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. 'జై తెలంగాణ' నినాదం గురించి మాట్లాడుతూ, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి నినాదమని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ నినాదంపై ఎవరూ పేటెంట్ హక్కులు తీసుకోలేదని, ఇది కేవలం ఒక పార్టీకి మాత్రమే పరిమితమైన నినాదం కాదని ఆయన తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన నినాదమని, దాన్ని సంకుచిత రాజకీయాలకు వాడుకోవద్దని సూచించారు.

పచ్చదనం కరవవుతున్న ప్రకృతి వనాలు

మహబూబ్ నగర్ : బీఆర్ ఎస్ ప్రభుత్వం..అధికారులు, ప్రజలు, పాలకుల భాగస్వామ్యంతో ప్రతి మారుమూల ప్రాంతం, గిరిజన గూడెలలో సైతం పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు అయ్యాయని చెప్పవచ్చు. అంతేకాదు రహదారులు, ప్రభుత్వ, ప్రైవేటు యునిస్ట్యూషన్లో మొక్కలు నాటడంలో ముందుకు వెళ్ళింది. ఈ కార్యక్రమం ఓ యజ్ఞంలా.. ప్రభుత్వ లక్ష్యంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకున్నారు. గ్రామాలలో పచ్చదనం పెంచడం..ఆరోగ్యకర వాతావరణం లక్ష్యంగా పల్లె ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళకుంగా ఆ గ్రామములోనే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే గత ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అందుకు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు ప్రతి గ్రామములో పచ్చదనం పెంచడం.. ఆరోగ్యకర వాతావరణం లక్ష్యంగా పల్లె ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళకుంగా ఆ గ్రామములో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే గత ప్రభుత్వం కంకణం కట్టుకుంది.అందుకు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు ప్రతి గ్రామములో ప్రభుత్వ స్థలం ఉన్న చోట, అసలు స్థలం లేని చోటకూడా దాతల సహకారంతో కావాల్సిన స్థలాన్ని సేకరించి ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది . ఈస్థలాలలో ఆకర్షనీయమైన పూల మొక్కలు, ఫలాలు, నీడను అందించే మొక్కలు, భవిష్యత్లో ఆర్థికమూలాలు అందించే ఎర్రచందనం, టేకు, ఆయుర్వేద మూళికలు సంబందించి మొక్కలు, వాకింగ్ చేయడానికి రెలింగ్ మార్గం, కూర్చోడానికి సిమెంట్ బెంచీలు, గుర్తు పట్టుకోవడానికి దిక్సూచి బోర్డులను రూ. లక్షలు వెచ్చించి నందనవనాలుగా 'పల్లె ప్రకృతి వనాలను రూపొందించింది అప్పటి ప్రభుత్వం.అంతేకాకుండా ఈ మొక్కలను సంవరక్షణ భాద్యతలో కూడా గ్రామ పంచాయతీ, అధికారులు సామూహికంగా పాలుపంచుకుంది. అందుకోసం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 15వ, ఆర్థిక సంఘం నిధులు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ నిధులు, జీపీ నిధులలో అవసరమైనప్పుడల్లా వెచ్చించి ప్రకృతి వనాల సంవరక్షణ, కోసం మొక్కల కొనుగోలుతో పాటు నాటిన మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం, చుట్టు పెన్సింగ్ ఏర్పాటు చేశారనాటి ప్రభుత్వం హాయంలో పల్లె ప్రకృతి వనాలకు సరిపడనిధులు, మొక్కలు ఏర్పాటు, పోషణ కోసం శ్రమ ఈపథకం ప్రారంభం నుంచి అన్ని పుస్కలంగా సమకూరాయి. అయితే పల్లె ప్రకృతి వనాల నిర్వహణ కోసం మండలంలోని 29 గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద కూలీలకు రూ.35.92 లక్షలు, అలాగే మెటీరియల్ వరక్స్ కోసం రూ.22.07లక్షలు ఖర్చు చేసింది

‘భూభారతి’ రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలి

తెలంగాణ గీతం,2జూన్ ఇబ్రహీంపట్నం:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు వీలుగా (జూన్ 03) నేటి నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అన్ని మండల, గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఇబ్రహీంపట్నం డివిజన్ ఆర్డీఓ అంతరెడ్డి సూచించారు. సోమవారం తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ తదితర అంశాలపై కలెక్టర్ నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ అంతరెడ్డి మాట్లాడుతూ... గ్రామాలలో రెవెన్యూ సదస్సులను జరిపి, క్షేత్రస్థాయి విచారణ జరిపి సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించాలని అన్నారు. (జూన్ 03)నేటి నుండి 23వ తేదీ లోపు రెవెన్యూ సదస్సులను విజయవంతంగా పూర్తి చేయాలని గడువు విధించారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకు సదస్సులు ప్రారంభం కావాలని, సాయంత్రం వరకు అధికారులు అందుబాటులో ఉంటూ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ రెవెన్యూ బృందాలు సకాలంలో గ్రామాలకు చేరుకోవాలని, సదస్సుల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని ఒకటి, రెండు రోజుల ముందే ఆ ప్రాంత రైతులు, ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే చోట తాగునీరు, సరిపడా కుర్చీలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్ ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులకు సహకరించేలా

ఆర్డీఓ అంతరెడ్డి.

హెల్ప్ డెస్క్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా దరఖాస్తులు దాఖలు చేసేలా చూడాలని, రిజిస్టర్లలో సమగ్ర వివరాలను నమోదు చేస్తూ, పూర్తి డాటాను కంప్యూటర్ ఆన్లైన్ లోనూ పొందుపర్చాలని ఆదేశించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని తెలిపారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలని ఆర్డీఓ అన్నారు. ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అవకతవకలకు తావు కల్పిస్తే ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆర్డీఓ అన్నారు. సంబంధిత అధికారులు ఎవరైన కావాలని పొరపాట్ల చేస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలని ఆర్డీఓ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను పరిరక్షించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారులు నరేందర్ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా 2 జూన్(తెలంగాణ గీతం) రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డికి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి సలహాదారు మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర అభివృద్దే అమరులకు అసలైన నివాళి అని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆప్యాయంగా పలుకరిస్తూ, అమరవీరుల కుటుంబాలను సత్కరించారు. జిల్లా జీవన జ్యోతి మహిళ సమాఖ్యకు 80 కోట్ల 02 లక్షల, 89 వేల చెక్కును, మెప్మా ద్వారా జిల్లాలోని 385 మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాల పంపిణీ చెక్కును గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు అందజేశారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పాఠశాలల నుండి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు మెమోంటోలు ముఖ్యమంత్రి సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి

అందజేశారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్డీఓ సంగీత తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ముఖ్య అతిధి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు సంబంధించి స్టాల్స్ ను సందర్శించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పట్టణ,ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, రాచకొండ పోలీస్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీత, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి అశోక్ కుటుంబాన్ని ఆదుకుంటాం :మాజీ ఎంపీ బూర

ఇబ్రహీంపట్నం,2జూన్ (తెలంగాణ గీతం) రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చింతపట్ల గ్రామంలో గత రెండు రోజుల క్రితం ఇందిరమ్మ ఇల్లు మాంజూరు చేసి మళ్ళీ ఆన్ లైన్ లో పేరును తొలగించారని మస్థాపంతో ఆత్మ హత్య చేసుకొని మరణించిన దొడ్డి.అశోక్ కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మృతుడు దొడ్డి అశోక్ కుంటుంబనికి రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్,ఇందిరమ్మ ఇల్లుతో పాటు ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, రాష్ట్ర నాయకులు కొండా మధుకర్ రెడ్డి, గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్,కుమ్మరిగూడెం పురుషోత్తం,రాయకంటి విజయ్ కుమార్ తో పాటు చింతపట్ల గ్రామ కార్యకర్తలు, నందివనపర్తి గ్రామ కార్యకర్తలు

మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం: బట్టె రాజ్ కుమార్

ఎల్బీనగర్, జూన్ 2 (తెలంగాణ గీతం) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల నరసింహారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బట్రె రాజ్ కుమార్ మాట్లాడుతూ అమరుల ఆశయ సాధన కోసం ఎందరో అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. ప్రతిఒక్కరు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితమవ్వాలని అన్నారు. ఎందరో అమరవీరుల ప్రాణత్యాగాల స్ఫూర్తితో 60 ఏళ్ల నాటి కల సాకారం నేడు మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.నాలుగుకోట్ల ప్రజల ఆకాంక్ష, 600 ఏండ్ల ఆరాటం ప్రజల అస్తిత్వపు ఆత్మగౌరవ పోరాటం ఈ తెలంగాణ అని అన్నారు. మహనీయుల ఆశయాలతో ఆశయ సిద్ధికై అమరవీరుల ఆత్మార్పణ ఫలితంగా అవతరించిన నేల అని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలావుతున్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అమరవీరులను ఉద్యమకారులను మర్చిపోయిందని కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిందన్నారు.

ఘనంగా గురునానక్ టెక్నాలజీస్ - 2025 సదస్సు

ఇబ్రహీంపట్నం 02జూన్ (తెలంగాణ గీతం) ఇబ్రహీంపట్నం, హైదరాబాద్‌లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) సహకారంతో, "నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీస్ %-% 2025 సదస్సును సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సు దేశం నలుమూలల నుండి విచ్చేసిన పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, పీజీ మరియు పరిశోధన విద్యార్థుల భాగస్వామ్యంతో సాంకేతిక రంగంలో తాజా అభివృద్ధులపై విశ్లేషణాత్మక చర్చలకు వేదికగా నిలిచి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్‌చెైన్, సైబర్ సెక్యూరిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి ప్రాధాన్య రంగాలలో 180కు పైగా పరిశోధనా పత్రాలను అందజేశారు. ఎంపికైన పత్రాలు (యూజిసి) సీఎఆర్. గుర్తింపు పొందిన అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురణకు అర్హత సాధించాయి. సదస్సులో ముఖ్య అతిథిగా డా. మధన్ కుమార్ శ్రీనివాసన్ (సీఈఓ, సహ వ్యవస్థాపకుడు %-% వైజ్ వర్క్), రాజు ఎల్. కాంచిభొట్ల కార్యదర్శి రీనా ఎస్. శుక్లా (సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్, సీజీఐ ప్రా. లిమిటెడ్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్ సాంకేతికతల ప్రాముఖ్యతను వివరిస్తూ యువత పరిశోధనల దిశగా మరింత కృషి చేయాలనీ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గురునానక్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మరియు విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ మాట్లాడుతూ...గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ తరఫున ఈ కార్యక్రమం సాంకేతిక రంగ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. సైని , డైరెక్టర్ – డా. ఎస్. శ్రీనాథ్ రెడ్డి , జాయింట్ డైరెక్టర్ పార్థసారధి , అసోసియేట్ డైరెక్టర్, డీన్ డా. హరీష్ కుంద్రా , డా. రిషి సాయల్ , ప్రిన్సిపాల్ డా. వెంకటరావు , డైరెక్టర్ డా. సంజీవ్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

బాటసింగారం పండ్ల మార్కెట్‌లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజున గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితమవుదామని చిలుక మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,పాలకవర్గం సభ్యులు అంజయ్య,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీంతో పాటు మార్కెట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.